**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.10-02-2021న**

**బుధవారం ఉదయం గం.10-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/137- సిస్టర్ మేరీ అన్సెల్లె ఎంసి, మిషనరీస్ ఆఫ్ ఛారిటీ, నిర్మల శిశు భవన్, డోర్ నెం.41-1/2-24/1, ద్వారకానగర్, కృష్ణలంక, విజయవాడ వారి యొక్క లేఖ యందు నిర్మల శిశు భవనము పేరిట ఛారిటబుల్ ట్రస్ట్ ను పేద పిల్లలకు ఉచిత సేవలు అందించుట జరుగుచున్నదనియు, దానికి ఏ రకమైనటువంటి ఆదాయ వనరులు లేవనియు మరియు పూర్తిగా దాతల విరాళములతో నడుపు స్వచ్ఛంద సంస్థ అయివున్నందున ది.01-10-2020 సం. నుండి విధించిన ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరినారు.

అందుపై రికార్డులు పరిశీలించగా సదరు 22వ వార్డు నందలి నిర్మల శిశు భవన్ గల స్థలమును నిర్మల శిశు భవన్ వారికి 2001 నుండి సెప్టెంబర్-2020 వరకు రూ.24,000/- లీజుకు ఇచ్చుటమైనది. తదుపరి సదరు స్థలము నందు భవనమును నిర్మించుకొని ఏ విధమైన లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా అనాధ శిశువులకు, వికలాంగ శిశువులకు సేవలు చేయుచున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.361 ప్రకారము 22వ వార్డు నందలి NTS No.1793, Revenue Ward No.10, Block No.40, Old NTS No.337/1 ఎ పై డి.2024 చదరపు గజముల స్థలమును రూ.1/- చదరపుకి. నిర్మల శిశు భవన్ వారికి పరస్పర ఆస్థి బదలాయింపు పద్ధతిపై మరియు సదరు స్థలమును ఉద్దేశించిన ఛారిటబుల్ సేవలకు మాత్రమే మరియు ఏ విధమైన హక్కు బదలాయింపు కానీ మరియు ఏ విధమైన సంస్థలకు లీజు పద్ధతిపై యిచ్చుటకు అవకాశము లేని విధముగా సదరు స్థలమును కేటాయించటమైనది.

22వ వార్డు లోని నిర్మల శిశు భవనమునకు అర్ధ సం.నకు అసెస్మెంట్ నెం.1073247272 ప్రకారము ఆస్థి పన్ను రూ.19,890/-లు ది.01-10-2020 నుండి పన్ను విధించబడినది. పన్ను వివరములు ఈ క్రింద చూపబడిన విధముగా కలవు.

| | | | | |
|---|---|---|---|---|
| ఆస్థి పన్ను | రూ. | 17,803/-లు | జనరల్ టాక్స్ – 7.28% | 8938 |
| విద్యా పన్ను | రూ. | 614/-లు | వాటర్ టాక్స్ – 0.45% | 552 |
| లైబ్రరీ సెస్స్ పన్ను | రూ. | 1,473/-లు | డ్రైనేజీ టాక్స్ – 2.95% | 3622 |
| **మొత్తం పన్ను** | **రూ.** | **19,890/- లు** | లైటింగ్ – 1.58% | 1929 |
| | | | కాంజర్వేన్సీ టాక్స్ – 2.25% | 2762 |
| | | | | Rs.17803 |

HMC యాక్టు నందలి సెక్షన్ 202 (B) ప్రకారము పైన విధించిన ఆస్థి పన్ను నుండి జనరల్ టాక్స్ రూ.8,938/- మాత్రమే మినహాయింపు చేయవలసియున్నది. మరియు సర్వీసు టాక్స్ రూ.10,952/- చెల్లించవలసి యున్నది.

కనుక HMC యాక్టు 195, Sec-202 (1) b ప్రకారము నిర్మల శిశు భవనము వారికి విధించిన ఆస్థి పన్ను మొత్తము అనగా రూ.19,890/-లు నుండి జనరల్ టాక్స్ 8,938 ను మినహాయించుటకు వ్రాసిన ఆఫీసు సూచన మరియు నిర్మల శిశు భవన్ వారి నిరాపేక్ష సేవలను దృష్టిలో ఉంచుకొని మరియు కుల, మత బేధములకు అతీతముగా వారు చేయు సేవలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన సర్వీసు ఛార్జీలు

రూ.10,952/-లు శిశు భవన్ వారు కోరిన విధముగా మినహాయించుటకు గాను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A13-2249/2002)

2/138- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో యన్.టి.ఆర్ కాలనీ వున్న రోడ్డు నెం.2A, క్రాస్ రోడ్డు నెం.2, రోడ్డు నెం.4 మరియు క్రాస్ రోడ్డు నెం.5 క్రొత్తగా రోడ్లు వేయవలసిందిగా యన్.టి.ఆర్ కాలనీ సంక్షేమ సంఘం వారు మరియు తూర్పు నియోజక వర్గ ఇంచార్జి శ్రీ దేవినేని అవినాష్ గారు లిఖితపూర్వకంగా కమీషనరుగారికి ఇచ్చియున్నారు. దీనిపై ఎగ్జిక్యూటీవ్ అధికారివారు సూపరింటెండింగ్ ఇంజినీరు వారిని రోడ్లు పరిశీలించి తగు చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

దీని నిమిత్తం సూపరింటెండింగ్ ఇంజినీరువారు ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు గారితో కలసి రోడ్లును పరిశీలన చేయడం జరిగినది మరియు అంచనాలు తయారుచేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చియున్నారు. యన్.టి.ఆర్ కాలనీ సంక్షేమ సంఘం వారు పైన తెలిపిన రోడ్లు నిర్మాణం కొరకు కావలసిన మొత్తంలో కొంత భాగమును కంట్రిబ్యూషన్ రూపంలో రూ.12,00,000/- లను కమీషనరు గారి డి.డి నెం.045239 (Bank of Baroda) డి.డినెంబరు-238394(State Bank of India) రూపం లో చెల్లించియున్నారు.

ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటీవ్ అధికారి ఆదేశాలను అనుసరించి యన్.టి.ఆర్ కాలనీ క్రాస్ రోడ్డు నెం.5 మలినేని నాగేశ్వరరావు, లైబ్రరీ హాలు నుండి డోర్ నెం.52-1/13-1 వరకు మరియు క్రాస్ రోడ్డు నెం.6 సుధ సౌద నుండి డోర్ నెం.52-1/4-76 వరకు తారు రోడ్డు నిర్మించుటకు అంచనాలు తయారు చేయగా రూ.30,12,000లు వచ్చియున్నది. అంచనాలను ఆమోద నిమిత్తం ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No | Div No | Name of the work | Est Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 2 | Providing BT Road with hot mix process to NTR colony cross road No5 from Malineni Nageswara rao Library Hall to D.No-52-1/13-1 and NTR colony cross road 6 from Sudha Soudha to 52-1/4-7b in 2nd Division. (Rc.EE-III-122333/2020) | 30,12,000.00 |
| | | Total | 30,12,000.00 |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పై పని ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి అనుమతి కోరడమైనది. సదరు ఖర్చు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతి కోరడమైనది.

(Rc.EE-III- 122333/2020)

3/139- శ్రీమతి ఎ.వరలక్ష్మి గారు తన అర్జీ నందు తన భర్త గారైన ఎ.దుర్గా కిషన్, TS యన్.యం.ఆర్., కోడ్ నెం.6592 విజయవాడ నగరపాలక సంస్థ ఎస్టేట్ సెక్షన్ నందు పని చేస్తూ ది:13-12-2018న మరణించినారనియు తన భర్తకు రావలసిన G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము ఎక్స్ గ్రేషియా, మట్టి ఖర్చులు, డెత్ బెనిఫిట్స్ తనకు ఇవ్వడానికి తన పిల్లలకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేస్తూ డెత్ బెనిఫిట్స్ అన్ని తనకు ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు శ్రీ ఎ.దుర్గా కిషన్, TS యన్.యం.ఆర్., ది:13-12-2018న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము, జనన, మరణ రిజిస్ట్రారు, మునిసిపల్ కార్పోరేషన్, విజయవాడ వారిచే జారీ చేయబడినది 2) ది:24-11-2020న గల నోటరీ అఫిడవిట్ 3) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ ను, విజయవాడ సెంట్రల్, గాంధీనగర్, తహశీల్దార్ వారిచే జారీ చేయబడినది. AP16 59011535, అప్లికేషను నెం.FAMC011901661254, తేది:01-03-2019న గల సర్టిఫికెట్స్ అన్నీ అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees వారికి ది:25-11-1993నకు ముందు సర్వీసులో ఉండి చనిపోయిన వారికి, సదరు మరణించిన ఉద్యోగి ది:12-12-1990న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది. వారి కుటుంబ సభ్యులకు, సదరు జి.ఓ.ప్రకారం ఈ క్రింది తెలిపిన వాటిని చెల్లించుటకు అర్హత కలిగి ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు చెల్లించుటకుగాను పరిశీలనార్ధము ఉంచడమైనది.

1) మట్టిఖర్చులు - రూ. 15,000/-

2) ఎక్స్ గ్రేషియా - రూ.2,00,000/-

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/- మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/- వెరసి మొత్తము రూ.2,15,000/-లను (రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) శ్రీమతి ఎ.వరలక్ష్మి, భర్త లేటు శ్రీ ఎ.దుర్గ కిషన్, TS యన్.యం.ఆర్., కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-118469/2020)

4/140- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 శానిటరీ డివిజనుల శానిటేషన్ పనుల పర్యవేక్షణ కొరకు 88 క్లస్టర్లుగా మరియు 1256 మైక్రోప్యాకెట్లుగా ఏర్పాటు చేసియున్నారు. ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశాల ప్రకారము ప్రతి డివిజను శానిటరీ ఇన్స్పెక్టరు ప్రతి రోజు మధ్యాహ్నం సమయములో వర్కర్లందరితో కలిపి గ్యాంగ్ వర్కులు ఏర్పాటు చేయడము చేయుచున్నారు. ఈ గ్యాంగ్ వర్క్ లో కాలువలు నుండి వ్యర్ధాలు తీయటం, కాలువలలో సిల్ట్ తీయడం, డెబ్రిస్ పోగులు ఎత్తటం మరియు రోడ్ స్వీపింగ్ చేయునపుడు వచ్చు వ్యర్ధాలను తొలగించడం చేయుచున్నారు.

కావున గ్యాంగ్ వర్క్ జరుగు వీధుల నుండి వ్యర్ధాలని లోడర్ పాయింట్ వద్దకు తీసుకు వెళ్ళుటకు హ్యాండ్ వీల్ బారోస్ 500 నెంబర్ల కొనుగోలు నిమిత్తము అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| S.No | Name of The Work | Estimate Amount Rs. |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగానికి MS ఫ్రేమ్‌తో వీల్ బారోస్ తయారీ, సరఫరా చేయుటకు (110 లీటర్ల సామర్థ్యము గల) 500 వీల్ బారోస్ x రూ.8000/- ఒక్కొక్కటికి = రూ. 40,00,000/-<br>GST @18% = రూ.7,20,000/-<br>QC@1.99% = రూ.79,600/-<br>GSTonQC@1.99% = రూ.14,328/- | 48,14,000.00 |

పైన తెలిపిన విధముగా పబ్లిక్ హెల్త్ విభాగంలో 500 నెంబర్ల MS ఫ్రేమ్‌తో వీల్ బారోస్ తయారీ, సరఫరా మరియు పంపిణీ చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.48,14,000/- లకుగాను పరిపాలన ఆమోదం కొరకు, సదరు పనిని e-Procurement ద్వారా టెండర్ పిలుచుటకు మరియు సదరు మొత్తమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చుచేయుటకు గాను అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.
(Rc.V1-102323/2021)

5/141- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-10-2020 నుండి ది.31-10-2020 వరకు, ది.01-11-2020 నుండి ది.30-11-2020 వరకు, ది.01-12-2020 నుండి ది.31-12-2020 మరియు ది.01-01-2021 నుండి ది.31-01-2021 గల తేదీలతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

6/142- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని 61వ డివిజన్, శాంతి నగర్ నందు గల వార్డు సచివాలయ భవనమును MP Lads నిధులతో నిర్మించుట జరిగినది. ప్రస్తుతము ఈ భవనము నందు 257 & 258 సచివాలయములను నిర్వహించుచున్నారు. నగరపాలక సంస్థ యు.సి.డి. విభాగము యొక్క అభ్యర్థన ప్రకారము, DWACUA గ్రూపుల వారి సమావేశములను ఈ భవనము నందు నిర్వహించుటకు ఉన్నత అధికారులు ప్రతిపాదించినారు.

ప్రస్తుత భవనము ఈ కార్యకలాపాలకు సరిపోని కారణముగా, ఈ భవనము పైన మొదటి అంతస్తు నిర్మాణము చేపట్టుటకు అధికారులు ప్రతిపాదించినారు. కావున, అధికారుల ఆదేశానుసారము ప్రస్తుత భవనముపై మొదటి అంతస్తును నిర్మించడానికి ప్రస్తుత స్టాండర్డ్ రేట్ల ప్రకారము రూ.28.15 లక్షలకు అంచనాలు తయారు చేయబడినవి.

| SI.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of First Floor Building on existing Sachivalayam No.257 & 258 in Santhinagar in 61st Dvision. | 28.15 |

కావున పైన తెలుపబడిన భవన  నిర్మాణమునకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు అనుమతిని  కోరుతూ స్థాయీ సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-156999/2012)

7/143- విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజక వర్గము నందు 19వ డివిజన్ లోని కొండ ప్రాంతముపై గల కొండ చరియలు విరిగి పడినప్పుడు, సదరు ప్రాంతము నందు గల లేబర్ సొసైటీ వర్కర్లు తీసివేయుచున్నారు. ది.12.01.2021న కొండ చరియలు అత్యధికముగా విరిగి పడినవి. కనుక సదరు ప్రాంతమునందు గల ప్రజలు మరియు లేబర్ సొసైటీ వర్కర్లు జిల్లా కలెక్టర్ వారికి విన్నవించుకొని ఉన్నారు.

అధికారుల ఆదేశముల మేరకు సదరు స్థలమును పరిశీలించగా, కొండ పైన ఉన్న చరియలు అతి ప్రమాదకరముగా ఉండి ఎప్పుడైననూ విరిగి పడే విధముగా ఉన్నవి. ఈ ప్రమాదము నివారించుటకు గాను కొండ పైన ప్రమాదము పొంచి ఉన్న కొండ భాగమును నిర్మూలించి రవాణా చేయుటకు గాను అంచనాలు తయారు చేయడమయినది.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Detaching the Vulnerable Cliff and removal of loose stones in sloped portion of hill at Library Street in 19th Division. | 33.00 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-102227/2021)

8/144- శ్రీమతి నాయుడు కృష్ణ సులోచన గారు వారి యొక్క లేఖ నందు తన భర్త గారైన శ్రీ నాయుడు రుపెంద్ర బాబు గారు విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ సెక్షన్  లో రెహమాన్ పార్క్ జిమ్ నందు కాంట్రాక్టు కోచ్ గా పని చేయుచూ రెండవ సారి హార్ట్ స్ట్రోక్ వచ్చి ది.03-02-2021వ తేదీన మరణించినారని తెలియచేయుచూ, వారి భర్త గారి మరణానంతరము వారి కుటుంబమునకు ఏదైనా ఆర్ధిక సహాయం చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై శ్రీ నాయుడు రుపెంద్ర బాబు గారు, వయస్సు 56 సంవత్సరములు, విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ సెక్షన్ లో రెహమాన్ పార్క్ జిమ్ నందు కాంట్రాక్టు కోచ్ గా 2000 సంవత్సరము నుండి పనిచేసి యున్నారనియు, వారికి ప్రతి నెల రూ.8,000/- గౌరవ వేతనము చెల్లించుట జరుగుచున్నది.  అకస్మాత్తుగా హార్ట్ స్ట్రోక్ వచ్చి ది.03-02-2021వ తేదీన మరణించినారని తెలియచేయటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ సెక్షన్ లో రెహమాన్ పార్క్ జిమ్ నందు కాంట్రాక్టు కోచ్ గా పని చేసి మరణించిన శ్రీ నాయుడు రుపెంద్ర బాబు గారి కుటుంబమునకు మట్టిఖర్చులు మరియు ఆర్ధిక సహాయము క్రింద రూ.50,000/-లను (అక్షరాల యాభై వేల రూపాయలు) వారి భార్య అయిన శ్రీమతి నాయుడు కృష్ణ సులోచన గారికి ఇచ్చుటకు అనుమతిని కోరుతున్న ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.Sports-131379/2015/2)

9/145- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవనశాఖ యందు పార్కు సూపరు వైజరు గ్రేడ్-II గా పని చేయుచున్న శ్రీ యం. వెంకటేశ్వరరావు, ది:31-01-2020న పదవీ విరమణ చేసినందున పార్కు సూపరు వైజరు గ్రేడ్-II పోస్టు ఖాళీ ఏర్పడినది. సదరు పోస్టును సర్వీసులో ఉన్న పార్కు సూపరు వైజరు గ్రేడ్-III నుండి భర్తీ చేయవలసి ఉన్నది.

సీనియారిటీ లిస్టు నందు మొదటి పేరు శ్రీ యం.విక్టర్ బాబు, పార్కు సూపర్ వైజర్ గ్రేడ్-III అయినందున ఉద్యానవనశాఖ సర్వీసు రూల్-10 (ఎ&బి) ప్రకారము ప్రమోషన్ కల్పించుటకు అవకాశము ఉన్నందున మరియు ఉద్యానవనశాఖాధికారి పార్కుల పర్యవేక్షణా సిబ్బంది కొరత యున్నందున పార్కుల పర్యవేక్షణ నిమిత్తము ఖాళీగా యున్న పార్కు సూపరు వైజరు గ్రేడ్-II పోస్టు భర్తీ చేయవలసిన ఆవశ్యకత ఉన్నందున సదరు ఉద్యానవనశాఖ యందు పార్కు సూపరు వైజరు గ్రేడ్-III గా పని చేయుచున్న శ్రీ యం.విక్టర్ బాబు, పార్కు సూపర్ వైజర్ గ్రేడ్-III గారిని శ్రీ యం. వెంకటేశ్వరరావు గారు, పార్కు సూపరు వైజరు గ్రేడ్-II వారి రిటైర్మెంట్ వలన ఏర్పడిన ఖాళీని పార్కు సూపరు వైజరు గ్రేడ్-II పోస్టు యందు రూ.22460-66330 టైమ్ స్కేలుపై ప్రమోషన్ కల్పించుటకు స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.సి22-125944/2015)

10/146- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న భవానీపురం APCOST రీసర్చ్ సైన్సు సెంటర్ నందు కాంపౌండ్ వాల్ నిర్మించుటకు పనులను చేపట్టవలసినదిగా APCOST రీసర్చ్ సైన్సు సెంటర్ వారు కోరియున్నారు.

కావున పైన తెలిపిన పనులకు అంచనా మొత్తము 40.00 లక్షలకు తయారు చేసి APCOST రీసర్చ్ సైన్సు సెంటర్ వారికి తెలియచేయటము జరిగినది. అందులకు అగు వ్యయము CFMS ద్వారా చెల్లించదమనియు కావున సదరు పనిని విజయవాడ నగరపాలక సంస్థచే చేయవలసినదిగా APCOST రీసర్చ్ సైన్సు సెంటర్ కార్యదర్శి కోరియున్నారు. కావున APCOST రీసర్చ్ సైన్సు సెంటర్ ద్వారా CFMS నందు చెల్లించుటకు అనుమతి కోరుచూ పరిపాలన ఆమోదము మరియు టెండరు పిలుచుట నిమిత్తము జతపరచడమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount in Lakhs. |
|---|---|---|
| 1 | Construction of compound wall to APCOST research science centre at Bhavanipuram, Vijayawada. | 40.00 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-123816/2021)

11/147- భారత ప్రభుత్వము వారు చేపట్టిన అమృత్ పథకము సదరు పట్టణ స్థానిక సంస్థలు (ULBs) నందు అమలు చేయుటకు APUFIDC వారు CMMU క్రింద శ్రీ బి. చిరంజీవిని (UIE) విజయవాడ నగరపాలక సంస్థ నందు RoC.No.210/AMRUT/APUFIDC/2016, Dt.03-03-2016 చే మిషన్ కాలము 2020 వరకు ప్రతి సంవత్సరము పొడిగించడంపై నియమించుట జరిగినది.

పై నియామకమును అనుసరించి 2016 నుండి శ్రీ బి. చిరంజీవి విజయవాడ నగరపాలక సంస్థ నందు అమృత్, కృష్ణా పుష్కరాలు - 2016, స్కాచ్ అవార్డ్లు, పార్కులు మరియు స్మశానాల అభివృద్ధి, RFP లకు పత్రములు తయారుచేయుట, విశ్లేషణలు, క్లైమేట్ స్మార్ట్ సిటీస్ అసెస్మెంట్ ఫ్రేమ్వర్క్, స్వచ్ఛభారత్, liveability index వంటి కార్యక్రమములకు సహకారము చేయుట వంటి అనేక ప్రాజెక్ట్స్ నందు పని చేసియున్నారు. వారి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి VMCతో 30-04-2021కి ముగియనున్నది.

అమృత్ పథకమును 2022 సంవత్సరం వరకు భారత ప్రభుత్వము వారు పొడిగించిన కారణమున మరియు విజయవాడ నగరపాలక సంస్థలో జరుగు వేర్వేరు ప్రాజెక్టుల మీద అవగాహన మరియు అనుభవము ఉన్న కారణమున అవసరము దృష్ట్యా శ్రీ బి. చిరంజీవి యొక్క పని కాల పరిమితిని మరో సంవత్సరము అనగా 01-05-2021 నుండి 30-04-2022 వరకు పొడిగించుటకు మరియు పొడిగించిన కాలమునకు నెలకు రూ.55,000/- చొప్పున రూ.6,60,000/-ను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు ఆమోదము నిమిత్తము సాధారణ స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.సిఇ-127370/2019)

12/148- విజయవాడ నగరపాలక సంస్థ నగర పౌరుల సమస్యలను పరిష్కరించు క్రమములో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని సమస్యను త్వరితగతిలో పరిష్కరించుటకు అవసరమగు అన్ని చర్యలను తీసుకొనుట జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందు గతములోనే కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయుట జరిగినది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరములోని అనేక కార్యక్రమాలను మానిటర్ చేయుట, సమస్యలను గుర్తించుట జరుగుచున్నది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సోషల్ మీడియా అనగా వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్ మొదలగు సాధనముల ద్వారా వచ్చు సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించుట జరుగుచున్నది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఈ క్రింది పనులను మానిటర్ చేయుట జరుగుచున్నది.

1. సోషల్ మీడియా (వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్, టెలిగ్రాం) ద్వారా వచ్చు సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేయుట మరియు మానిటర్ చేయుట
2. Web crawler ద్వారా వచ్చు నగర పాలక సంస్థ పై వచ్చు వార్తలను గుర్తించుట
3. CC కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాల చిత్రాలను మరియు వీడియో లను మానిటర్ చేయుట

4. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్ టాంకర్ వాహనముల ట్రాకింగ్ చేయుట.
5. డాష్ బోర్డును అప్డేట్ చేయుట
6. స్పందన, 103, గ్రీవెన్స్ లు, SLA ల పరిష్కారములకు సంబంధిత అధికారులతో మానిటర్ చేయుట
7. అనేక ప్రాజెక్ట్ లకు సంబంధించి ప్రగతిని మానిటర్ చేయుట
8. వాతావరణ పరిస్థితులను మానిటర్ చేయుట
9. ట్రాఫిక్ మేనేజ్మెంట్

దీని నిమిత్తము SCR No.59, Dt.27-07-2020 నందు స్థాయీ సంఘం వారి ఆమోదముతో ఈ క్రింది సిబ్బంది సేవలను కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వినియోగించుకొనుట జరుగుచున్నది.

1) టీం లీడర్స్ -- 2
2) టెక్నికల్ ఆపరేటర్లు -- 2
3) నెట్ వర్క్ ఇంజనీర్ -- 1

పై సిబ్బంది సేవలను వినియోగించుకొనుట ద్వారా నగరపాలక సంస్థ, నగర ప్రజల సమస్యలను పరిష్కరించుటలోను, అభివృద్ధి పనులను సమీక్షించుటలోను పురోగతిని సాధించడమైనది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము, ఈ మధ్య కాలములో నగరపాలక సంస్థ నందు పనిచేయుచున్న అవుట్సోర్సింగ్ సిబ్బంది అందరినీ ఆంధ్రప్రదేశ్ కర్పోరేషన్ ఫర్ అవుట్సోర్సింగ్ సర్వీసెస్ నందు నమోదు పరచి, ఆ సంస్థ ద్వారా జీతములు చెల్లించుట జరుగుచున్నది. కానీ పై తెలిపిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు పనిచేయుచున్న ఇద్దరు టీమ్ లీడర్లు, ఇద్దరు టెక్నికల్ ఆపరేటర్లు, మరియు ఒక నెట్వర్క్ ఇంజనీర్ లకు సంబంధించి కేటగిరీలు లేనందున APCOS నందు నమోదు చేయుట జరగలేదు.

ఇట్టి పరిస్థితులలో, ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ తగు సిబ్బందితో పనిచేయుటకు మరియు నిర్వహణ కొరకు నెలవారి జాబ్ పద్దతి పై ఒక సంవత్సర కాలమునకు టెండర్ల ద్వారా ఏజెన్సీను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది. దీనికి అవసరమగు రూ.18.50 లక్షలకు ఈ క్రింది విధముగా అంచనాలను తయారు చేయడమైనది.

| | |
|---|---|
| కమాండ్ కంట్రోల్ సెంటర్ తగు సిబ్బందితో పనిచేయుటకు మరియు నిర్వహణకు (నెల వారీ జాబ్) - 12 నెలలు x 1,25,000 | 15,00,000 |
| GST @ 18% | 2,70,000 |
| కాంట్రాక్టర్ ప్రాఫిట్ @ 5% (టెండర్ అదనపు ప్రీమియం కొరకు) | 75,000 |
| L.S. ప్రొవిజన్ | 5,000 |
| **మొత్తము =** | **18,50,000** |

కావున, నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగర ప్రజల సమస్యలు సత్వర పరిష్కారమునకు మరియు అభివృద్ధి పనులను సమీక్షించుటకు ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు అవసరమగు ఖర్చు రూ.18.50 లక్షల రూపాయలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయు నిమిత్తం ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారి ముదుంచడమైనది.
(Rc.E3-103042/2021)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**10-02-2021

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.10-02-2021 బుధవారం ఉదయం గం.10-30 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.10-02-2021 బుధవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

**స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/137 | ఆమోదించడమైనది. |
| 2/138 | ఆమోదించడమైనది. |
| 3/139 | ఆమోదించడమైనది. |
| 4/140 | ఆమోదించడమైనది. |
| 5/141 | రికార్డు చేయడమైనది. |
| 6/142 | ఆమోదించడమైనది. |
| 7/143 | ఆమోదించడమైనది. |
| 8/144 | ఆమోదించడమైనది. |
| 9/145 | ఆమోదించడమైనది. |
| 10/146 | ఆమోదించడమైనది. |
| 11/147 | ఆమోదించడమైనది. |
| 12/148 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.